క్లుప్తంగా

బీసీలంతా సీఎం జగన్ వెంటే



సీఎం జగన్‌ను కలిసిన పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి

ఏలూరు టౌన్: బీసీలంతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంటే ఉన్నారని రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్‌పర్సన్, వైఎస్సార్ సీపీ ఉండి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పర్యటనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని ఆమె మర్యాదపూర్వకంగా కలిసి ఆయన యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి పేద, మధ్యతరగతి వర్గాల జీవితాలు సీఎం జగనన్నతోనే ముడిపడి ఉన్నాయని, వారంతా ఆయన్ని దేవుడిగా కొలుస్తున్నారని చెప్పారు. సీఎం జగన్‌పై టీడీపీ సానుభూతి పరులు దాడులు చేయటంతో వైఎస్సార్ సీపీ కార్యకర్త, నేతలు తీవ్ర ఆందోళనకు గురయ్యారని తెలిపారు. ప్రజలకు మేలు చేసే ఏకైక నాయకుడు జగనన్న మాత్రమే అని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల అభ్యున్నతి ఆయనతోనే సాధ్యమని అన్నారు. వైఎస్సార్ సీపీ ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో అన్ని అసెంబ్లీ, రెండు పార్లమెంట్ స్థానాలకు కైవసం చేసుకోవటం ఖాయమని శ్రీలక్ష్మి ధీమా వ్యక్తం చేశారు.

హిమోఫిలియాపై అవగాహన



హిమోఫిలియాపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

ఏలూరు (టూటౌన్): ప్రపంచ హిమోఫిలియా దినోత్సవం సందర్భంగా జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్‌లో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ అధ్యక్షుడు బీవీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ హిమోఫిలియా అనేది ఒక అరుదైన రుగ్మత అన్నారు. రక్తం సాధారణ పద్ధతిలో గడ్డకట్టదని చెప్పారు. రక్తం గడ్డకట్టేందుకు ప్రొటీన్లు ఉండక పోవడం వల్ల హిమోఫిలియా ఉన్నట్టు తెలుస్తుందన్నారు. హిమోఫిలియా అనేది జన్యుపరమైన రుగ్మత అని తెలిపారు. డీడీఆర్సీ కోఆర్డినేటర్ డి.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కొందరిలో ఎటువంటి కుటుంబ చరిత్ర లేకుండా హిమోఫిలియా అభివృద్ధి చెందుతుందన్నారు. దీన్నే ఆర్జిత హీమోఫిలియా అని అంటారని వివరించారు. ఇది అబ్బాయిల్లో సంభవిస్తుందని, తల్లి జన్యువుల్లో ఒకదాని ద్వారా తల్లి నుంచి కొడుకుకు వ్యాపిస్తుందన్నారు. కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సిబ్బంది, డీడీఆర్సీ సిబ్బంది పాల్గొన్నారు.

మరో చరిత్రకు శ్రీకారం



వైఎస్సార్ సీపీ విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాని (ఫైల్)



ఎమ్మెల్యే నాని పాదయాత్ర రూట్ మ్యాప్

- నేడు ఎమ్మెల్యే ఆళ్ల నాని నామినేషన్
- ఉదయం 8 గంటలకు పాదయాత్ర ప్రారంభం

ఏలూరు టౌన్: ఏలూరులో మరోసారి చరిత్ర సృష్టించేందుకు ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని శ్రీకారం చుట్టారు. ఏలూరులో హిస్టరీ రిపీట్ చేస్తూ మూడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించి నగర అభివృద్ధిలో తనదైన ముద్ర వేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థిగా నాని నామినేషన్ నేడు దాఖలు చేయనున్నారు. భారీ సంఖ్యలో నగరంలోని పార్టీ నేతలు, అభిమానులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్రగా వెళ్లి నామినేషన్ వేసేందుకు ఏర్పాట్లు చేశారు. పేదవర్గాల సంక్షేమం, నగర అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మారిన ఎమ్మెల్యేగా నాని గెలుపుపై పార్టీ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

నేడు నామినేషన్

ఈనెల 18వ తేదీ గురువారం మధ్యాహ్నం 12, ఒంటి గంట మధ్య ఎమ్మెల్యే నాని నామినేషన్ వేయనున్నారు. ఉదయం 8 గంటలకు శ్రీరామ్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయం నుంచి నాని తన పాదయాత్రను ప్రారంభిస్తారు. శ్రీరామ్ నగర్ 9వ రోడ్డు, సెయింట్ ఆన్స్ కళాశాల డాక్టర్ వైఎస్సార్ సర్కిల్ మీదుగా శనివారపుపేట కాజ్‌వే, అమీనాపేటలోని సెయింట్ పాల్స్ లూథరన్ చర్చి సెంటర్ వరకు వస్తారు. అశోక్‌నగర్ రోడ్డు వైపు నుంచి అశోక్ పిల్లర్, అశోక్‌నగర్ బ్రిడ్జి పక్క రోడ్డు గుండా పత్తేబాద రోడ్డు డీ-మార్ట్ మీదుగా ఈదర సుబ్బమ్మదేవి స్కూల్ రోడ్డు, చేపలతూము, నూకాలమ్మ గుడి, ఏకేజే సెంటర్, ఆదివారపు మార్కెట్, ఏఎస్ఆర్ స్టేడియం సెంటర్, పాతబస్టాండ్ సెంటర్, బిర్లాభవన్ సెంటర్, క్లాక్ టవర్ మీదుగా తహసీల్దార్ కార్యాలయానికి పాదయాత్ర చేరుకుంటుంది. తహసీల్దార్ కార్యాలయంలో నాని నామినేషన్ దాఖలు చేస్తారు. ఆయనతో పాటు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్, పార్టీ ముఖ్యనేతలు పాల్గొనున్నారు.

రికార్డు సృష్టించనున్న నాని

ఏలూరు ఎమ్మెల్యేగా మరోసారి విజయం సాధించి ఆళ్ల నాని రికార్డు సృష్టిస్తారని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తారని వైఎస్సార్ సీపీ ఏలూరు నగర అధ్యక్షుడు, ఇడా చైర్మన్ బొద్దాని శ్రీనివాస్ అన్నారు. ఆళ్ల నాని నామినేషన్ కార్యక్రమానికి భారీ ఏర్పాట్లు చేశామని తెలిపారు.

ఎమ్మెల్యే నానికి మద్దతుగా ప్రచారం



ఫ్లెక్సీతో ప్రచారం చేస్తున్న నాయకులు పెరికె వరప్రసాద్, ఘంటా వరప్రసాద్, నాయకులు

ఏలూరు టౌన్: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అలుపెరుగని పోరాటం చేస్తున్నారని, రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరుతూ ఫ్లెక్సీలతో ప్రచారం చేపట్టినట్టు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెరికె వరప్రసాద్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు తెలిపారు. ఏలూరు ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని ఈనెల 18న ఏలూరు అసెంబ్లీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తోన్న నేపథ్యంలో చేపట్టే పాదయాత్రకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరుకావాలని కోరారు. కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లోనూ వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా, ఉపముఖ్యమంత్రిగా నాని ప్రజలకు విశేష సేవలు అందించారని గుర్తు చేశారు. ఏలూరు నగర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి కృషి చేసిన ఎమ్మెల్యే, అభ్యర్థి నాని, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌లకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలంతా మద్దతుగా నిలవాలని కోరారు. బీసీ నాయకులు పీవీ రావు, లిడ్‌క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్ మాట్లాడుతూ ఎస్సీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తూ మాల, మాదిగలకు, రెల్లి సామాజిక వర్గాలకు ప్రత్యేకంగా కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నామినేటెడ్ పోస్టులు, పదవులు ఇచ్చి ప్రోత్సహించారని చెప్పారు. కార్యక్రమంలో మాలమహానాడు అధ్యక్షుడు మంగరాజు, ఏలూరు జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి జ్ఞానరాజు ఉన్నారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఈపీడీసీఎల్ ఏలూరు డీ4 సెక్షన్ పరిధిలోని చాటపర్రు, గుడివాక లంక సబ్ స్టేషన్‌లో మరమ్మతుల నిమిత్తం ఈ నెల 19వ తేదీ శుక్రవారం ఏలూరు మండలంలోని వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఈఈ జేపీబీ నటరాజన్ ఒక ప్రకటనలో తెలిపారు. చాటపర్రు, తిమ్మారావుగూడెం, కేడీ పురం, గుడివాక లంక, మొండికోడు, ప్రత్తికోళ్లలంక, పైడి చింతపాడు, కొక్కిరాయిలంక, కోమటిలంక, పెద్దయాగిరిపల్లి, చిన్నయాగిరిపల్లి గ్రామాలకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలివేయనున్నట్టు పేర్కొన్నారు.

చంద్రబాటు కూటమికి గుణపాఠం తప్పదు



ఎమ్మెల్యే నానిని కలిసిన వలంటీర్లు

ఏలూరు టౌన్: పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలకు సంక్షేమాన్ని దూరం చేసేందుకు, ప్రజా సేవకు స్వచ్ఛందంగా వచ్చిన వలంటీర్లను ఘోరంగా అవమానిస్తూ నీచమైన రాజకీయాలకు పాల్పడుతున్న టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి ప్రజలే బుద్ధిచెబుతారని ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని అన్నారు. ఏలూరు 29వ డివిజన్‌కు చెందిన 27మంది వలంటీర్లు స్వచ్ఛందగా రాజీనామా చేశారు. శ్రీరామ్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నానిని మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా నిలుస్తామని, ప్రజలకు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తామని వలంటీర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ సంక్షేమ పథకాలను ప్రజల ఇంటికే చేర్చటంలో వలంటీర్లు చేసిన సేవలు మరువలేమన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ ప్రాణాలకు తెగించి మరీ ఇంటింటికీ వెళ్లి సేవలు అందించారని అభినందించారు. వలంటీర్లందరికీ వైఎస్సార్ సీపీ భరోసా కల్పిస్తుందని, మరోసారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు మరింత మెరుగైన రీతిలో సేవలు అందించాలని సూచించారు.

వాడవాడలా రాములోరి కల్యాణం

- భక్తిశ్రద్ధలతో శ్రీరామనవమి మహోత్సవం
- పానకాలు, ప్రసాదాల పంపిణీ
- అంగరంగ వైభవంగా స్వామి వారి ఊరేగింపులు



అమీనాపేట దాసాంజనేయ స్వామి ఆలయం వద్ద సీతారాములు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): నగరంలో శ్రీరామనవమి మహోత్సవాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. వాడవాడలా ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లాయి. రామాలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కల్యాణాన్ని కనులారా చూసి తరించారు. మొక్కులు చెల్లించుకున్నారు. కల్యాణం అనంతరం భక్తులకు చలిమిడి, వడపప్పు, పానకం పంపిణీ చేశారు. కొన్ని ప్రాంతాల్లో స్వామి వారి ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది. అన్న సమారాధనలు ఏర్పాటుచేశారు.

అమీనా పేటలో..

అమీనా పేటలో జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయము వద్ద ఉన్న శ్రీ దాసాంజనేయ స్వామి వారి దేవాలయంలో 89వ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఏ.అర్ అదనపు ఎస్పీ ఎన్ఎస్ఎస్ శేఖర్ దంపతులు ముత్యాల పందిరిలో సీతారాముల వివాహ మహోత్సవం మంగళ సూత్ర ధారణ ముత్యాల తలంబ్రాలు తంతులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో పోలీస్ కుటుంబాలు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు పానకాలు, ప్రసాదాలు పంపిణీ చేశారు. సాయంత్రం శ్రీ సీతారాముల ఊరేగింపు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక భజన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు ఏఆర్ ఆర్ఐ పవన్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ ఉత్సవాల్లో కమిటీ అధ్యక్షుడు ఆర్ఎస్ఐ భాస్కర రావు, పీ. రవీంద్ర, ఎల్.రాంబాబు, కేఎస్ఎన్ మూర్తి, ఏఆర్ డీఎస్పీ శ్రీహరి రావు,ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ బీ.ఆది ప్రసాద్, ఏలూరు 3 టౌన్ ఇన్‌స్పెక్టర్ వీ. వేంకటేశ్వర రావు,ఏఆర్ ఆర్ఐ కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ రామాలయంలో..

అమీనాపేటలోని విద్యుత్ రెవెన్యూ కార్యాలయం ఆవరణలోని విద్యుత్ రామాలయంలో 19వ వార్షిక సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని విద్యుత్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యుత్ సంస్థ ఇంజినీర్లు బీవీ కృష్ణ రాజా, ఎ. శ్రీనివాస్, ఎ.రామకృష్ణ, కె.స్వామి దంపతులు పీటలపై కూర్చొని పూజలు చేశారు. కార్యక్రమాన్ని సంఘం నాయకులు తురగా రామకృష్ణ , కోరంగి వెంకటేశ్వరరావు, జి.ప్రభాకరరావు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు అలరించాయి. అన్న సమారాధన కార్యక్రమంలో సుమారు 2 వేల మంది స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఏలూరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జేపీబీ నటరాజన్, విద్యుత్ ఉద్యోగుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రామకోటి ప్రాంగణంలో..

శ్రీరామ మందిరంలో సీతారాముల కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారికి విశేష పూజలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి తీర్థప్రసాద వితరణ చేశారు. ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు కొట్టు మధు వెంకటరావు, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గాదంశెట్టి రమేష్ కుమార్, వేమా వెంకట సురేష్‌కుమార్, కార్యదర్శి మానేపల్లి రామారావు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో..

సీతారాముల కల్యాణ మహోత్సవాల్లో భాగంగా ఉదయం ఓంకారం, సుప్రభాత సేవ, నగర సంకీర్తన, అష్టోత్తర శతనామార్చన నిర్వహించారు. అనంతరం ప్రేమసాయి ఆటో ఫైనాన్స్ కార్యాలయం వద్ద మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. కొమ్మారెడ్డి భాస్కరరావు గృహం నుంచి సమితి వరకు సీతారాముల విగ్రహాల ఊరేగింపు అనంతరం సీతారాముల కల్యాణ మహోత్సవం నిర్వహించి భక్తులకు అన్న సమారాధన ఏర్పాటు చేశారు. సాయంత్రం వేద పారాయణ, నామ సంకీర్తన, శ్రీరామ పట్టాభిషేకం, ప్రసంగం అనంతరం మంగళహారతి, ప్రసాద వితరణ చేశారు.

పవర్‌పేటలో..

బడేటి వారి వీధి కోదండ రామాలయంలో సీతారాముల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతినిధి జవ్వాజి మోహన విఠల్ దంపతులు కల్యాణ కార్యక్రమంలో కూర్చోగా అర్చకులు నారాయణం కోదండ రామాచార్యులు, లక్ష్మణ రంగసాయి ఫణి కుమార్ విశేష పూజలు చేశారు. 40వ డివిజన్లో ఫ్రెండ్స్ యూనిటీ సెంటర్ వద్ద శ్రీరామ మందిరంలో భద్రాద్రి సీతారామ స్వామి కల్యాణ మహోత్సవం, రామచంద్రరావు పేట సుబ్బమ్మ దేవి స్కూల్ రోడ్డులోని కోదండ రామాలయంలో, దొండపాడు శ్రీ నందత్తనాథ క్షేత్రంలో, నరసింహారావు పేట షిర్డీ సాయి మందిరంలో, కొత్తపేట కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం, ఆదివారపు పేట శ్రీ సాయిబాబా ప్రేమ మందిరంశేఖర్ వీధిలోని శ్రీ రామ మందిరంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు.

కనుల పండువగా సీతారాముల కల్యాణం

ఏలూరు రూరల్ : ఏలూరు రూరల్ మండల గ్రామాల్లో శ్రీసీతారాముల కల్యాణం బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. చాటపర్రు శ్రీఅభయాంజనేయ ఆలయం, కొల్లేరు గ్రామాలు గుడివాకలంక, పైడిచింతపాడు, ప్రత్తికోళ్లలంక రామాలయాల్లో రాములోరి కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. పప్పు, పానకం పంపిణీ చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. పోణంగి రామాలయంలో నిర్వహించిన కల్యాణ వేడుకలో వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి బంకుర వెంకట్ దంపతులు పాల్గొని పూజలు చేశారు.



సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న ఏఆర్ అడిషనల్ ఎస్పీ దంపతులు



మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించిన శ్రీ సత్యసాయి సేవా సమితి ప్రతినిధులు



ఏలూరు రూరల్ : పోణంగిలో సీతారాముల కల్యాణంలో పాల్గొన్న వెంకట్ దంపతులు



పవర్‌పేట బడేటి వారి వీధిలో సీతారాములు



కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు



రామకోటి ప్రాంగణంలో సీతారాముల కల్యాణం

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	26	అరటి కాయ (1)	05-07
వంకాయలు (గులాబీ)	30	చిక్కుడు కాయలు	80
వంకాయలు (కాంతులు)	32	చామదుంపలు	44
వంకాయలు (తెలుపు)	34	ములక్కాడలు	04,07
బెండకాయలు	24	కంద	68
పచ్చిమిర్చి	36-40	బీట్‌రూట్	36
కాకర కాయలు	34	కీరా దోస	36
బీరకాయలు	32	ఫ్రెంచ్‌బీన్స్	94
బీరకాయలు (పందిరి)	44	అల్లం	170
క్యాబేజీ	32	కొత్తిమీర (కట్ట)	20
క్యారెట్	40-44	పాలకూర	10
దొండకాయలు	20	చుక్కకూర	10
బంగాళదుంపలు	32	తోటకూర	08
ఉల్లిపాయలు	25	గోంగూర	07
గోరుచిక్కుడు	34	పుదీనా	05
దోసకాయలు	20	బఠాణి	--
అనబకాయ (1)	15-20	క్యాప్సికమ్	70
పొట్లకాయ(1)	15-20	చిలకడదుంప	30

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	26
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.30	35
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	44
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	27

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.45	4820	15
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	18
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	16
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	29
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం	20.30	4800	27
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం	21.00	4804	24
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	19
ఏలూరు -తిరుపతి	16.00	4830	24

వైఎస్సార్ సీపీతోనే బీసీలకు సముచిత స్థానం



ఎంపీ మిధున్‌రెడ్డిని కలిసిన ప్రసాదరావు

ఏలూరు(మెట్రో): రాష్ట్రంలో బీసీలకు సముచిత స్థానం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వల్లే నెరవేరుతుందని ఎంపీ మిధున్‌రెడ్డి అన్నారు. ఏలూరు వచ్చిన మిధున్‌రెడ్డిని జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా బీసీల అభివృద్ధికి కృషిచేయాలని ప్రసాదరావుకు మిధున్‌రెడ్డి సూచించారు.

డూప్లికేట్ కాపు సంస్థలు పుట్టుకొస్తున్నాయ్

కాపు సంక్షేమ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు జోగయ్య లేఖ

ఏలూరు టౌన్: ఇటీవల డూప్లికేట్ కాపు సంస్థలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చి ప్రజల నుంచి చందాల పేరుతో డబ్బులు వసూలు చేయటం, జేబుల్లో వేసుకొంటున్న విషయం తమ దృష్టికి వచ్చిందని కాపు సంక్షేమ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ హోంమంత్రి చేగొండి హరిరామ జోగయ్య పేర్కొన్నారు. ఈ మేరకు ఒక లేఖను ఆయన విడుదల చేశారు. రాష్ట్రంలో కాపుల సంక్షేమాన్ని కాంక్షిస్తూ గత నాలుగేళ్లుగా హరిరామజోగయ్య విశేష కృషి చేస్తున్నారు. ఇటీవల జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ వ్యవహారశైలిపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ కాపు సంక్షేమ సేన కమిటీలను తాత్కాలికంగా రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. కానీ ఏలూరు కేంద్రంగా కాపు సంక్షేమ సేన అనుబంధ సంస్థ అంటూ కాపు సంక్షేమ సంస్థ అనే పేరుతో పులి శ్రీరాములు ఆధ్వర్యంలో ఒక డూప్లికేట్ సంస్థ కొత్తగా ఏర్పడినట్టు తెలిసిందని జోగయ్య పేర్కొన్నారు. ఈ సంస్థకు కాపు సంక్షేమ సేనకు ఎలాంటి సంబంధం లేదని ఆయన లేఖలో స్పష్టం చేశారు. పులి శ్రీరాములు కాపు సంక్షేమ సేన నుంచి బహిష్కృతుడైన మాజీ సభ్యుడని తెలిపారు. ఆయన చేసే కార్యక్రమాలకు, కొత్తగా తాము ఏర్పాటు చేసిన కాపు, బలిజ సంక్షేమ సేనకు ఎటువంటి సంబంధం లేదని హరిరామజోగయ్య పేర్కొన్నారు. కాపు, బలిజ సంక్షేమ సేన రాష్ట్రంలో కాపుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. కాపు బలిజ సంక్షేమ సేన ఏలూరు జిల్లా అధ్యక్షుడిగా పుప్పాల శ్రీనివాస్ నియమితులై పనిచేస్తున్నారని తెలిపారు. ఆయనకు మాత్రమే కాపు బలిజ సంఘం సహకారం ఇవ్వాలని హరిరామజోగయ్య కోరారు.

IN THE COURT OF THE HON'BLE VII ADDITIONAL DISTRICT JUDGE (FAMILY) COURT, ELURU
E.P.No.4/2016
in
O.S.No.32/2011

Between:
Vasavi Chit Funds Rep. by Managing Partner: Ch. V.Subba Rao
Rep.by S.P.A. Somisetti Srinivasulu ... Petitioner / DHR
AND
Yedla Nirmala and Others ... Respondents/JDR

వేలం ప్రకటన

SCHEDULE

West Godavari District, Eluru Municipal Corporation, Eluru S.R.O. Eluru Block-2, Venkatapuram Panchayat (at Present Eluru Municipal Corporation) R.S.No.807 in an extent of Ac.0-10 cts out of Ac.0-30 cts out of Ac.2-12 cts out of Ac.2-75cts of land is Covered with the following boundaries:
East : Road
South : Property belongs to JDR'S
West : Property belongs to JDR'S and Others
North : Property belongs to JDR'S (Road)
Within these boundaries an extent of Ac.0-10cts out of Ac.0-30cts out of Ac.2-12cts out of Ac.2-75cts of land with all easementary rights.
Value of the DHR - Rs.15,00,000/-
Value of Ameen - Rs.67,20,000/-

Be Pleased to consider
V.V.Badrinarayana
Advocate
3A-5-11,Janga Vari Street
Eluru-1. A.P
Cell:9440596191

Place: Eluru
Date:17.04.2024